# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది: 21.02.2021

# దేశాభివృద్ధికి ప్రభుత్వ రంగమే పునాది..

ప్రధాని మోడీ దేశ ఆర్థిక వ్యవస్థను విదేశాలకు తాకట్టుపెడుతూ ఆత్మనిర్భర్ భారత్‌కు కొత్త భాష్యం చెప్పటాన్ని సిపిఐ(యం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రభుత్వ రంగాన్ని మరింత బలోపేతం చేసి కొనసాగించాలని కోరుతున్నది.

ఆర్థిక మాంద్యం నుండి దేశాన్ని ముందుకు నడిపేందుకు, స్వావలంబన సాధించేందుకు ధృడమైన విధానాలు రూపొందించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొంటూనే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణకు మద్దతు ఇవ్వాలని నీతి అయోగ్ సమావేశంలో ప్రధాని కోరడం హాస్యాస్పదం. ప్రైవేటురంగం బలపడి సంపన్నులు మరియు పేదల మధ్య అంతరాలు భారీగా పెరిగాయని, ఇది దేశానికి హితం కాదని అక్స్‌ఫాం నివేదిక పేర్కొన్నది. కోవిడ్ కాలంలో కూడా కార్పొరేట్లు తమ సంపదను 40 శాతానికి పెంచుకున్నారు. బ్యాంకుల డబ్బును కొల్లగొట్టి వాటి నష్టాలకు కారణమయ్యారు. ప్రభుత్వరంగ పెట్టుబడులను ఉపసంహరింపజేయటం ద్వారా 1.75 లక్షల కోట్లు రాబట్టుకుంటామని కేంద్రం తన బడ్జెట్‌లో ప్రకటించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన బిహెచ్ఇఎల్, ఎన్ఎఫ్‌సి, డిఆర్‌డిఓ, మిధాని మన రాష్ట్రంలో ఉన్నాయి. ఇన్స్యూరెన్స్ రంగంలోకి 74% విదేశీ ప్రైవేటు పెట్టుబడులు (అమెరికా ఇన్సూరెన్స్ సంస్థలాంటి వారి) ఆహ్వానించటమంటే మన ఆర్థిక వ్యవస్థను విదేశాలకు తాకట్టుపెట్టడమే. వేలాదిమంది ఉద్యోగాలు కోల్పోతారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు కాకపోవడంతో ఉపాధి ప్రశ్నార్థకమవుతుంది.

దేశ ఆర్థిక స్వావలంబనకు ప్రైవేటీకరణ ఏమాత్రం పరిష్కారం కాదు. దేశ అభివృద్ధికి పునాది వేసింది ప్రభుత్వ రంగమే. కావున దానిని కాపాడుకునే దిశగా రాష్ట్ర ప్రజలు సమాయత్తం కావాలని సిపిఐ(యం) కోరుతున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి